

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 18 మార్చి 2025 5 పేజీలు




### అర్హులైన నిరుపేదలకు

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అర్హత కలిగిన నిరుపేద లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించు కోవడానికి సిద్ధంగా ఉంటే వెంటనే మార్కవుట్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ నుండి పలు శాఖల అధికారులతో కలిసి ఆర్డీఓ లు, సబ్ కలెక్టర్ లతో, ఎంపీడీఓ లు, ఎంపీఒ లు, ఎపిఒలు, పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్లు, ఎల్.ఆర్.ఎస్., పన్నుల వసూళ్లు, త్రాగునీరు, ఉపాధి హామీ పథకం, నర్సరీ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిరుపేద లబ్ధిదారులు సిద్ధంగా ఉంటే మార్క్ అవుట్ వెంటనే ఇవ్వాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో మాడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికే ప్రారంభం చేయడం జరిగిందని, వాటి నిర్మాణాలు వెంటనే పూర్తిచేయాలన్నారు. లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు ఈ నెల 31 నాటికి 25 శాతం రెబెటు ఉన్నందున దరఖాస్తుదారులు నెలాఖరు లోగా చెల్లించుటకు దరఖాస్తుదారులు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. ఆర్డీఓలు, (మిగతా 2లో)



### పోచారం రిజర్వాయర్,

# నాగన్న మెట్ల బావిని అభివృద్ధి చేస్తాం

### - శాసన సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోనినాగిరెడ్డి పేట మండలంలోని పోచారం రిజర్వాయర్ ను ఎకో టూరిజం, వాటర్ బేస్డ్ రిక్రియేషన్ గమ్యస్థానంగా అభివృద్ధి చేసి, ప్రోత్సహించడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? లింగంపేట గ్రామంలోని ప్రాచీన దిగుడు మెట్ల నాగన్న బావిని పునరుద్ధరించి పరిరక్షించడానికి ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అసెంబ్లీ లో అడిగిన ప్రశ్నకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బదులిచ్చారు. పోచారం రిజర్వాయర్ ను ఎకో టూరిజం, వాటర్ బేస్డ్ రిక్రియేషన్ గమ్యస్థానంగా అభివృద్ధి చేసే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు. ప్రాచీన దిగుడు



మెట్ల నాగన్న బావి అభివృద్ధి ప్రతిపాదిన ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. పోచారం రిజర్వాయర్, నాగన్న బావి అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, పోచారంలో రవాణ , బోటింగ్, పార్కింగ్, ట్రెక్కింగ్, చిన్న పిల్లల కోసం ఆటలు, నాగన్న బావి వద్ద ఫుడ్ కోర్టు, లైటింగ్, సీలింగ్ ఏర్పాటు, తదితర అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని వివరించారు.

### ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను

# వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, సదరం సర్టిఫికెట్స్, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (145) ఫిర్యాదులు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను (మిగతా 2లో)



# ఓంకారేశ్వర ఆలయంలో తృతీయ వార్షికోత్సవ ఉత్సవాలు

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓంకారేశ్వర ఆలయం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయం ఆవరణలో లోక కళ్యాణార్థం గౌరీ సమేత ఓంకారేశ్వర్ స్వామి కళ్యాణం నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో అర్చకులు అవినాష్ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.. ఆలయ ఆవరణలో శివపార్వతుల కళ్యాణం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు.. శివపార్వతుల కళ్యాణం ఎలా జరిగిందో వివరిస్తూ కళ్యాణాన్ని పండితులు నిర్వహించారు.. వీరశైవుల చరిత్ర వివరిస్తూ ఎలా ఉండాలనేది కళ్యాణం లో తెలియజేశారు.. ప్రతి ఒక్క (మిగతా 2లో)



# నేత్రపర్వంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివార్లోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ వార్షికోత్సవాలలో భాగంగా సోమవారం ఆలయ ఆవరణలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి జిల్లా నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ఓడి బియ్యం సమర్పించారు. అంతకుముందు ఆలయ పీఠాధిపతి మహంత్ అప్ప మండల కేంద్రంలోని పాత సిద్ధిరామేశ్వర ఆలయం (మిగతా 2లో)





# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

సబ్ కలెక్టర్ లు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసి పోతున్నందున ప్రాపర్టీ టాక్స్ వంద శాతం వసూలు చేయాలనీ తెలిపారు. జిల్లాలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరం మేరకు అద్దె బోర్లు నుండి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని తెలిపారు. ప్రతీ రోజూ త్రాగునీటి సమస్యలపై వ్యతిరేక వార్తలు రావడం జరుగుతున్నదని, అట్టి వార్తలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద మంజూరు అయి ప్రారంభించని పనులను రద్దు చేసి, వాటు స్థానంలో సి.సి. రోడ్డు పనుల చేపట్టాలని ఆదేశించడం జరిగిందని, అట్టి సీసీ రోడ్డు పనులు ఈ నెలాఖరు లోగా పూర్తిచేయాలని అన్నారు. కూలీల సంఖ్య పెంచాలని, పనులు జరిగే ప్రాంతంలో నీడ, త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్ సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నర్సరీల్లో పెంచే మొక్కల జర్మినేషన్ వంద శాతం పూర్తిచేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, హౌసింగ్ పి.డి. విజయాపాల్ రెడ్డి, పలు శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## స్నేహితుడిపై గొడ్డలితో దాడి

**సూర్య మాక్లూర్**



స్నేహితున్ని మరో స్నేహితుడు గొడ్డలితో దాడి చేసిన ఘటన చోటుచేస ుకుంది.పోలీసుల కథనం ప్రకారం ఆలూరు మండలం కల్లెడ గ్రామానికీ చెందిన దేవతి పోశెట్టి (40) అనే వ్యక్తి దుబాయ్ వెళ్తానని తన స్నేహితు డైన తెడ్డు లింగంకీ ధవత్ ఇవ్వడానికి పోశెట్టీ తన భార్య వద్ద డబ్బులు తీసుకొని ఇరువురు స్నేహితులు మందు బాటిళ్లు కొనుక్కొని తెడ్డు లింగం ఇంట్లో కూర్చొని త్రాగారు.మందు త్రాగిన అనంతరం తెడ్డు లింగం తన స్నేహితుడైన దేవతీ పోశెట్టిని గొడ్డలితో నరికి గాయలపలు చేశాడు. తదనంతరం పోశెట్టి భార్య అగు దేవతి విజయలక్ష్మి వద్దకు వెళ్లి మీ భర్తను తీసుకొని వెళ్ళి అని చెప్పగా వాళ్ల ఇంటి వద్దకు వెళ్లి చూడగా రక్తపు మరకలతో పడి ఉండటాన్ని చూసిన భార్య షాక్ కు గురైంది. గాయాలపాలైన వ్యక్తిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్సులో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.బాధితుడి భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ఎల్ఓసీ ఇప్పించిన వినయ్ కుమార్ రెడ్డీ

**సూర్య మాక్లూర్**



అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటురి వినయ్ కుమార్ రెడ్డి అన్నారు.మాక్లూర్ మండలం ఓడ్యాట్ పల్లి గ్రామానికీ చెందిన మార్కంటి లింగం కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఎల్ఓసీని అందించడం జరిగింది.ఎల్ఓసీ ఇప్పించిన వినయ్ కుమార్ రెడ్డీకీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పంట పొలాలను కాపాడాలని వినతి పత్రం..

**సూర్య- నవీపేట్:**

చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి పొట్ట దశలో ఉన్న వరి పంట పొలాలను కాపాడాలని సోమవారం ఉప తాహాసిల్దార్ తెలంగాణ రావు కు వినతి పత్రం అందజేసిన బిజెపి మండల శాఖ. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ద్యాగ సరిన్ మాట్లాడుతూ. పొట్ట దశలో ఉన్న వరి పంటకు సాగునీరు అందక ఎండు ముఖం పట్టి రైతులను ఆందోళనకు గురి చేస్తున్నందున, తక్షణమే చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి పంటలను కాపాడాలని కోరినారు. పంట నష్టం వాటిల్లిన రైతులను ప్రభుత్వం ఆదుకొని నష్ట పరిహారం అందించాలన్నారు.లేనిపక్షంలో రైతులకు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు బందెల ఆనంద్,రాజేందర్ గౌడ్, రామకృష్ణ, నాయకులు వంశీ మోహన్,మజీ ఎంపీటీసీ రాధా,బీజేవైఎం అధ్యక్షులు రాజశేఖర్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాము,గోపాల్,భూషణ్, ఔషన్న,దాస్ తదితరులు పాల్గొన్నారు.



## పన్నులు చెల్లించి ప్రజలు సహకరించాలి

**సూర్య,భీమ్‌గల్**



ఆర్థిక సంవత్సరం చివరి దశకు వస్తున్న నేపథ్యంలో ప్రజలు మున్సిపల్ కు చెల్లించాల్సిన బకాయి పన్నులు చెల్లించాలని మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ కోరారు. సోమవారం పట్టణంలోని వివిధ వార్డులో పన్నుల వసూళ్ల కొరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజలు ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్నులను చెల్లించి పట్టణం అభివృద్ధి కి దోహదపడాలని అన్నారు. మార్చి చివరి నాటికి చెల్లించాల్సిన పన్నులు చెల్లించి అనవసర జరిమానా బారిన పడకుండా చూసుకోవాలన్నారు. లేదంటే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు లేదా ఆస్తి జప్తు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మైనారిటీ రెసిడెన్సీయల్ హాస్టల్ ను పరిశీలించారు. స్టూడెంట్స్ కు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందజేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమం లో పన్నుల ప్రత్యేక బృందం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




## కరాటే లో 17 బంగారు పథకాలు సాధించిన గోపాల్ పేట్ కేజీబీవీ విద్యార్థినిలు.

**సూర్య, నాగిరెడ్డి పేట్**

మేడ్చల్ లో ఆదివారం నిర్వహిం చిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే పోటీలో మండల కేంద్రంలోని గోపాల్ పేట్ కేజీబీవీ విద్యార్థినిలు 17 బంగారు పథకాలతో పాటు, ఛాంపియన్ షిప్ ట్రోఫీని సాధించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ గీత తెలిపారు.జీ ఆర్ , మెమోరియల్ థర్డ్ నేషనల్ మార్టియల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ 2025 కుగాను యూనివర్సల్ 369 షోటోకన్ కరాటే అసోసేషియన్ ఆఫ్ ఇండియా అకాడమీ ఆధ్వర్యంలో మేడ్చల్ లో ఆల్ ఇండియా ఓపెన్ కరాటే పోటీలు నిర్వహించారు.నాగిరెడ్డి పేట్ మండల కేంద్రం లోని గోపాల్ పేట్ కేజీబీవీ పాఠశాలకు చెందిన 9వ తరగతి 17 మంది విద్యార్థినీలు కరాటే పోటీల్లో పాల్గొన్నారు.కరాటే లో స్పారింగ్ విభాగంలో వీరు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి 17 బంగారు పథకాలతో పాటు, ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నట్టు ప్రిన్సిపాల్ గీత తెలిపారు.కరాటే పోటీలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థినిలకు పాఠశాల ప్రిన్సిపాల్ గీత, పిఈటి శోభ, కరాటే కోచ్ మంగలి యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీలను అభినందించారు.

## వేతనాలు పెంచాలని ఆశా కార్యకర్తల ధర్నా

**సూర్య- బిక్కనూర్**



తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, తమకు కనీస వేతనాలు అమలు చేయాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆశా కార్యకర్తల యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో శివప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి 26 వేల రూపాయల వేతనాన్ని చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ అధ్యక్షురాలు పద్మ, సభ్యులు మమత, నీలిమ, వనజ, రేణుక, సుకన్య, మండలంలోని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, కామారెడ్డి ఆర్డీఓ వీణ, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా శివపర్వతుల కళ్యాణ మహోత్సవం

**(మొదటి పేజీ తరువాయి)**

నుండి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేసిన ఆలయ కార్య నిర్వహణ అధికారి పద్మ శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఓంకారేశ్వర ఆలయంలో తృతీయ వార్షికోత్సవ ఉత్సవాలు

**(మొదటి పేజీ తరువాయి)**

లింగాయత్ లు తమ ఇంట్లో లింగ పూజ చేసుకోవాలని సూచించారు. శివపార్వతుల కళ్యాణానికి సుమారు 2000 భక్తులు హాజరయ్యారు. డప్పు వాయిద్యాల మధ్య స్వామి వారి కళ్యాణం ఘనంగా జరిగింది.. శివపార్వతులకు మహిళలు ఓడి బియ్యం పోసి తమ మొక్కులను తీర్చుకున్నారు... భక్తులు సమర్పించిన డబ్బులతో దండను కుచ్చి స్వామివారికి వేశారు.. అనంతరం ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు కదుల ప్రభాకర్, కంది శివరాములు, పట్టంశెట్టి శ్రీనివాస్, మాదంశెట్టి ఆంజనేయులు, జీవన్ దేశాయ్, పటేల్ రాజు, గంజి సంగమేశ్వర్, ఆంజనేయులుస్వామి, మారుతి, ఇంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ మహిళలను దూషించిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలి

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలంలోని బస్సాపూర్ గ్రామంలో హోలీ పండుగ రోజు కొందరు మహిళలు అయినా నారీ భూదేవి కుంద్రు ఎర్రక్క బండారి లక్ష్మి పుట్ట లక్ష్మి అను మహిళలు వాకిట్లో కూర్చొని బీడీలు చేస్తుండగా జాపు భూమన్న అనే వాకిట్లో కూర్చున్న మహిళను మహిళలను వాళ్ళ ఇంటి పక్కన మూత్రం పోస్తూ వాళ్లని చూస్తూ హేళనగా నవ్వడం జరిగింది. మహిళలు ఇక్కడ ఎందుకు మూత్రం పోస్తున్నావు మేము ఉండగా అనగా వాళ్లని ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ నీ భర్తలను టిప్పర్లతో నీ బుద్ధి చంపి జెసిబి తో ముంద పెడతానని మహిళలను బెదిరించి భయభ్రాంతులకు గురి చేశాడు. మరియు హోలీ తర్వాత రోజు జాపు భూమన్న జాపు మల్లేష్ జాబు పెద్ద మల్లేష్ జాపు కుస్తాపూర్ చిన్నయ్య వీళ్లు వచ్చి ఇష్టం వచ్చినట్లు మహిళలను బూతు మాటలు తిట్టారు. ఇది వాళ్లకు కొత్తేమీ కాదు కొద్ది రోజులుగా జాబు భూమన్న అనే వ్యక్తి బస్సాపూర్ గ్రామంలో కులాల మధ్య చిచ్చు పెడుతున్నాడు తక్కువ ఎక్కువ కులాలు అనుకుంటూ చిచ్చు పెడుతున్నాడు. వీళ్లందరిపై బాల్కొండ పోలీస్ స్టేషన్ లో మహిళలు ఫిర్యాదు చేయడం జరిగింది. జాపు భూమన్న ఇతరులపై కేసు నమోదు మాకు న్యాయం చేయాలని మహిళలు కోరారు.

## గోపాల్ పేట్ తైబజార్ వేలంపాట

**- కైవసం చేసుకున్న కాంచనపల్లి సాయిబాబా గౌడ్**

**సూర్య, నాగిరెడ్డిపేట్,**



మండల కేంద్రంలోని గోపాల్ పేట్ గ్రామ తైబజార్ వేలంపాటను సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించినట్లు. పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య తెలిపారు. ఈ వేలంపాటలో ఐదుగురు వ్యక్తులు పాల్గొనగా, తైబజార్ వేలం 4 లక్షల 57 వేల రూపాయలు కాగా, నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన కంచనపల్లి సాయిబాబా గౌడ్ 5 లక్షల రూపాయలకు అత్యధికంగా వేలంపాడి కైవసం చేసుకున్నారని పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య తెలిపారు. తైబజార్ వచ్చే ఏప్రిల్ ఒకటి నుండి కొనసాగుతుందని తెలిపారు.

## కామారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలకు వికలాంగుల సంఘీభావం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గత ఐదు రోజులుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం కోసం, అన్ని కులాల కు సమన్యాయం అందించాలనే ఒక సామాజిక ఉద్యమ లక్ష్యం కోసం సామాజిక ఉద్యమ నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల నాయకత్వంలో జరుగుతున్న నిరసన దీక్షలకు వికలాంగుల హక్కుల పోరాట సమితి తమ సంపూర్ణ సంఘీభావం తెలియజేయడం జరిగింది.సమాజం లో ఏలాంటి గుర్తింపు లేని విధంగా ఉన్న వికలాంగుల సమాజానికి గుర్తింపు, గౌరవం,హక్కులు పోరాటతత్వం, నేర్పిన మహానీయుడు గౌ శ్రీ మందకృష్ణ మాదిగ



అని ఆయన పోరాటం లో త్యాగం లో వికలాంగుల పాత్ర ఉంటుందని గుర్తుచేస్తున్నాం. ఈరోజు సామాజిక న్యాయం నేర్పిన, సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ కు మద్దతుగా విహెచ్ పిఎస్ నిరసన దీక్షలో పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగా ఇటీవల వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా నియమితులైన రామారెడ్డి మండలానికి చెందిన సుజాత ను ఉద్యమ పరంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ నిరసన దీక్ష ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ అనుబంధ విభాగాల పక్షాన మహిళా విభాగం నాయకురాలు సట్టిగారి లక్ష్మి మాదిగ సీనియర్ నాయకులు కొత్తూరు సాయిలు మాదిగ, శైలేష్ మాదిగ పురుషోత్తం ల నిర్వహణలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బాలరాజు గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుజాత నర్సింహులు, షేక్ హుస్సేన్, లక్ష్మి నర్సయ్య, రాజిరెడ్డి,రాజనర్సు లు వికలాంగుల హక్కుల పోరాట సమితి పక్షాన తమ సంఘీభావం తెలుపుతూ ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష లో పాల్గొనడం జరిగింది.

## పర్యాటక అభివృద్ధిలో అన్ని జిల్లాలకు సముచిత స్థానం కల్పిస్తాం:మంత్రి జూపల్లీ కృష్ణారావు

### - శ్రీరాం సాగర్ బ్యాక్ వాటర్ లో పర్యాటకాన్ని ప్రమోట్ చేస్తాం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో ఎకో టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రతిపాదనలు ఉన్నాయని, పర్యాటక అభివృద్ధిలో అన్ని జిల్లాలకు సముచిత ప్రాధన్యత కల్పిస్తామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సోమవారం శాసన సభలో శ్రీ రాంసాగర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ లో పర్యాటక అభివృద్ధి పై ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జూపల్లి సమాధానం ఇచ్చారు. ఎస్ఆర్ఎస్పీ బ్యాక్ వాటర్ లో పర్యావరణ (ఎకో) పర్యాటక అభివృద్ధిలో భాగంగా ఉమ్మెడ గ్రామ సమీపంలోని 1.20 ఎకరాల భూమిని, అదేవిధంగా జలాల్ పూర్ గ్రామ పరిధిలోని 3 ఎకరాల భూమిని ప్రభుత్వం తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థకు అప్పగించిందని పేర్కొన్నారు. తదుపరి పనులను తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చేపట్టనుందని మంత్రి వెల్లడించారు.



## మిర్చి దండలు మేడలో వేసుకొని బీఆర్ఎస్, ఎమ్మెల్సీల నిరసన

**సూర్య - మోపాల్**




మిర్చి రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు సోమవారం వినూత్నంగా నిరసన తెలిపారు. మిర్చి సాగు చేస్తున్న కర్శకులను ప్రభుత్వం ఆదు కోవాలని డిమాండ్ చేస్తూ శాసన మండలి ఆవరణలో మిర్చి దండలు మేడలో వేసుకొని నిరసన తెలిపారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ ప్రభుత్వం మిర్చి పంటకు మద్దతు ప్రకటించాలని డిమాండ్ చేశారు. క్వింటాల్ కు రూ. 25 వేలు చెల్లించాలని అన్నారు. రాష్ట్రంలో గత సీజన్లో 4 లక్షల ఎకరాల విస్తీర్ణంలో మిర్చి సాగు అయితే ఈ సీజన్లో 16 లక్షల ఎకరాలకు పడిపోయిందన్నారు.ధర తగ్గడం పై ఆమె ఆందోళన వ్యక్తం చేసారు. నాఫేడ్, మార్క్ ఫేడ్, ద్వారా మిర్చి పంట మద్దతు ధర క్వింటాల్ కు రూ. 25 వేలు నిర్ణయించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఫిర్యాదు బేడ బుడగ జంగం నాయకులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా తాలూకా ఎల్లారెడ్డి గ్రామం ఎల్లారెడ్డి ఎర్రమన్ను కుచ్ఛ SC బేడ (బుడగ) జంగం కులస్తులు ఈరోజు కామారెడ్డి కలెక్టర్ గారిని ప్రజావాణి ద్వారా డబుల్ బెడ్ రూమ్ రాలేకపోయినందున కలెక్టర్ఆశీష్ సంగ్వాన్ తో విన్నవించుకుని వారి వారి ఇబ్బందులు సమస్యలు చెప్పడం జరిగినది. ఎర్రమన్ను కుచ్చా బేడ (బుడగ) జంగం కులస్తులకు 41 కుటుంబాలకు డబుల్ బెడ్ రూం లు ఇప్పించగలరని కలెక్టర్ ను కోరడం జరిగింది. రాష్ట్ర బిబిజె జన సంఘం ప్రచార కార్యదర్శి మరియుకామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆనరాశి గిరిని వెంకటి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి అల్లం పండరి, మరియు ఎర్రమన్ను కుచ్చ కులస్తులు పాల్గొనడం జరిగినది.

## లిఫ్ట్ కాలువ పూడిక తీత పనులు కొనసాగింపు

**సూర్య రెంజల్**



మండలంలోని నీలా శివారు ఆయకట్ట రైతులకు సాగునీరు అందించేందుకై కందకుర్తి లిఫ్ట్ కాల్వ పూడిక తీత పనులను కొనసాగించినట్లు కాంగ్రెస్ పార్టీ కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు తెలిపారు. సోమవారం మండలంలోని సాటపూర్ లో గల జగదాంబ రైస్ మిల్ నుండి కందకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ వరకు పూర్తిగా పాడైపోయిన కాలువ పూడికతీత మరమ్మత్తు చేపడుతున్న పనులను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. డి 52/2 కాల్వ ఆయకట్టు కింద సుమారు 200 ఎకరాలకు సాగునీరు ను అందించేందుకై మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చొరవతో, అధికారుల ఆదేశాలకు జారీ చేయడంతో పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. శివారు ఆయకట్ట రైతులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గంగా కృష్ణ, రైతులు తదితరులు ఉన్నారు.

## చదువు పట్ల ఏకాగ్రత ఎంతో అవసరం

**సూర్య రెంజల్**



విద్యార్థులకు చదువుల పట్ల ఏకాగ్రత ఎంతో అవసరమని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ అకుల్ విశాల్ అన్నారు. రెంజల్ మండలంలోని ధూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు పట్ల ఏకగ్రత ఎంతో అవసరమని, క్రమశిక్షణ, పోషకాహార, సత్ప్రవర్తన, మానసిక రుగాత్మక విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దుర అలవాట్లకు బానిసలు అయినటువంటి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ఉపాధ్యాయులు ప్రభాకర్, సాయన్న, కృష్ణ, రాధా, రాజేశ్వర్, రాము, పోశెట్టి తదితరులు ఉన్నారు.చేసిన విషయం తెలిసిందే ఈ ఘటనపై విచారణ అనంతరం క్రమ శిక్షణ చర్యలో భాగంగా సిఐ విజయ్ బాబుకు ఛార్జ్ మెమో ఇచ్చారు.

## బోధన్ రూరల్ సిఐ కి ఛార్జ్ మెమో - కమిషనర్ సాయి చైతన్య

**సూర్య - మోపాల్**



మహిళపై దాడి చేసాడనే పిర్యాదు మేరకు బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబుకు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఛార్జ్ మెమో ఇచ్చారు. ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని జానకం పేట లక్ష్మి నరసింహ స్వామి జాతరలో సిఐ తనపై ఆకరణంగా దాడి చేసారని బోయి భాగ్య అనే మహిళా పిర్యాదు

## ప్రజావాణికి 64 ఫిర్యాదులు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, ట్రైనీ కలెక్టర్ సంకేత్, జెడ్పీ సీఈవో సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు నాన్యమైన విద్యుత్ ఇచ్చేందుకే పొలం బాట

### -ఎస్ఈ శ్రవణ్ కుమార్

**సూర్య,లింగంపేట్**



రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇచ్చేందుకే పొలం బాట నిర్వహించడం జరుగుతుందని ఎస్ఈ శ్రవణ్ కుమార్ అన్నారు.ఆయన సోమవారం లింగంపేట్ మండలం లోని నల్లమడుగు గ్రామంలో విద్యుత్ అధికారులతో పోలం బాట నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మోటార్లకు కెపాసిటర్లు బిగించు కోవాలని సూచించారు.రైతులు స్వతగా విద్యుత్ మరమ్మతులు చేసుకోకూడదని తెలిపారు.ఏదైనా సమస్య ఏర్పడిన స్థానిక లైన్మెన్ కి తెలియజేసి సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు.విద్యుత్ సిబ్బంది సేఫ్టీ ప్రికాషన్స్ వాడి పనులు నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఈ విజయసారది,ఏడి మల్లేష్, ఏఈ హరీష్ రావ్,విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఎనిమిదవ రోజుకు ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

**సూర్య రెంజల్**




మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్నటువంటి రిలే నిరాహార దీక్షలు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 8 రోజులకు కొనసాగుతూ ఉన్నాయి. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పూర్తి అయ్యేవరకు అన్ని రకాల ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని దీక్షలు కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి లసిం గారి భూమయ్య అన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తీర్పును అమలు చేస్తామని అసెంబ్లీలో చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తూ రెండు నాలుకల దోరణినిగా వేవరిస్తున్నారని అన్నారు. ఎస్సీల వర్గీకరణ అయేంతవరకు ఎటువంటి ఉద్యోగాల నియామకాలను చేపట్టొద్దని డిమాండ్ చేశారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మహా ధర్నాలో పాల్గొన్న లింగంపేట్ అంగన్వాడీ టీచర్లు

**సూర్య,లింగంపేట్**



తమ న్యాయమైన డిమాండ్ లను సత్వరమే ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా అంగన్వాడీ టీచర్లు సిఐటీయు ఆధ్వర్యంలో మహా ధర్నా చేపట్టారు.లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు మండల నాయకురాలు హసిన భేగం ఆధ్వర్యంలో మహా ధర్నాకు కామారెడ్డి తరలి వెళ్లారు.నేడు కూడా ధర్నా కొనసాగుతుందని ఆమె తెలిపారు.మహా ధర్నాకు మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు,కార్యకర్తలు పాల్గొనలన్నారు.

# డిఎలు, పీఆర్సీ ఇవ్వలేమనడం సమంజసం కాదు

## - కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి - యుయస్పిసి డిమాండ్.

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయి పడిన నాలుగు వాయిదాల డిఎను, జులై 2023 నుండి అమలు చేయాల్సిన పీఆర్సీని అడగొద్దని, అవి కావాలంటే నెలనెలా జీతాలే ఇవ్వలేమని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించటాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుయస్పిసి) తీవ్రంగా ఖండించింది. ఉద్యోగులు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని వారికి న్యాయంగా రావాల్సిన బకాయిలను లేదా వారు దాచుకున్న సొమ్మును వారికి తిరిగి చెల్లించాలని మాత్రమే అడుగుతున్నారని యుయస్పిసి స్పష్టం చేసింది. కాంగ్రెసు పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో నిర్దిష్ట గడువుతో పలు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. సగం మంది ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మాత్రమే నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వడం మినహా మరే సమస్య పరిష్కారం కాలేదు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలలు సమయమిచ్చామని, ఈ కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, నూతన పథకాలకు వేల కోట్ల రూపాయలు కేటాయించి అమలు చేస్తున్న ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన వేతనాలు, బకాయిలకు డబ్బులు లేవని చెప్పడం విడ్డూరంగా ఉంది. ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో మరియు ప్రజల్లోనూ భాగంగా ఉన్నారు. వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. ఐదు నెలల క్రితం ఉద్యోగ సంఘాల జెఎసి ప్రతినిధులతో జరిపిన సమావేశంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక పరమైన సమస్యలు పరిష్కారం చేస్తామని,




ఈ లోగా ఆర్థిక భారం లేని సమస్యలను శాఖలవారీగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి స్వయంగా హామీ ఇచ్చారు. మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. కానీ ఇప్పటివరకు ఏ శాఖ ప్రతినిధులతోనూ మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరగలేదు. ఆర్థిక, ఆర్థికేతర అనే తేడా లేకుండా ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని యుయస్పిసి ఆరోపించింది. ఈ ధోరణి ప్రభుత్వానికి మంచిది కాదని, సాధారణ ఉద్యోగుల్లో నెలకొన్న అసంతృప్తి తీవ్రమై పోరాటానికి దారితీసే అవకాశం ఉందని. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే పరిష్కరించాలని యుయస్పిసి డిమాడ్ చేసింది.

## ముగిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు

**సూర్య మోర్తాడ్**



మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు నేటితో ముగిశాయి. కన్నుల పండగల జరిగిన జాతర ఉత్సవాలకు వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆదివారం రాత్రి 2 గంటల తర్వాత జరిగిన రథోత్సవ కార్యక్రమానికి మండల పరిధి వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సోమవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం పూర్ణ హారతి, చక్రతీర్థం, నాగవెల్లి, ఏకాంత సేవ కార్యక్రమాలను ఆలయ అర్చకులు దంపురి ప్రవీణాచార్యులు నిర్వహించారు. జాతర ఉత్సవాలు సోమవారంతో ముగియనున్నందున భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు. ఈనెల 10న ప్రారంభమైన జాతర బ్రహ్మోత్సవాలు నేటితో ముగిశాయి. వారం రోజులపాటు కొనసాగిన శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులు ఎలాంటి ఆసౌకర్యాలకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రత్యేకంగా వాలింటర్లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈసారి ప్రత్యేకంగా బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ సహకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ లు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడంతో ప్రత్యేకత సంతరించుకుంది. జాతర ఉత్సవాలకు గాను ఎస్సై విక్రం ఆధ్వర్యంలో గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు. క్షణక్షణం జాతర ఉత్సవాలు ముగిసే వరకు ప్రత్యేకంగా నిఘా పెట్టి స్వయంగా వారం రోజులపాటు ఎస్సై విక్రం పరిశీలించారు. ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ఉత్సవాలు ముగిసినందుకు గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు అశోక్ గ్రామస్తులకు, భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## లొద్ది రామన్న జాతరకు ఆహ్వానం

**సూర్య,భీమ్‌గల్**



మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన శ్రీ లొద్ది రామన్న కల్యాణ మహోత్సవ వేడుకలకు రావాలని పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు ఆహ్వానం పలికారు. పిప్రి వీడీసీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో పీసీసీ అధ్యక్షుడిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కుటుంబానికి లొద్ది రామన్న ఆలయంతో అనుబంధం ఉంది. అనుబంధం ఉన్న ఆలయ ఉత్సవాల్లో పాల్గొనాలని వీడీసీ సభ్యులు కోరారు. అందుకు స్పందించిన పీసీసీ అధ్యక్షులు అవకాశం ఉంటే తప్పకుండ హాజరు అవుతానని హామీ ఇచ్చారు. పీసీసీ ని కలిసిన వారిలో పిప్రి వీడీసీ సభ్యులు గుర్జికింది లింబాద్రి, గొల్ల లింబన్న, లోక్కిడి అశోక్, ఆరిగేల జనార్దన్, పతాని జేమ్స్ ఉన్నారు.



## బి.ఆర్.ఎస్ నాయకుల దిష్టిబొమ్మలు దహనం

**సూర్య,భీమ్‌గల్**

భీమ్‌గల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అనుచిత వాఖ్యాల నిరసనగా మండల కేంద్రంలోని సుమంగళి చౌరస్తాలో జగదీశ్వర్ రెడ్డి,కేటీఆర్ దిష్టి బొమ్మలను కేసీఆర్,కేటీఆర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దహనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బొదిరే స్వామి,జె.జె నర్సయ్య,కుంట రమేష్ మాట్లాడుతు%ా%దళిత నాయకుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇప్పటివరకు మేం దళిత నాయకులం అని చెప్పుకునే ఏ దళిత నాయకుడు ఇప్పటివరకు స్పందించకపోవడం చాల బాధకరం అని అన్నారు.స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్వర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు తమ తీరు మార్చుకోకుంటే అసెంబ్లీలో శాశ్వతంగా ఉండకుండా చేస్తామని,తరిమి కొట్టక తప్పదన్నారు.ఇంకోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్ధర్ అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అనంతరావు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు కోరాడి రాజు,యువజన జిల్లా ఉపాధ్యక్షుడు నాగేంద్ర,పల్లె శేఖర్, మాజీ కౌన్సిలర్ సీఎచ్ గంగాధర్, మండల ఉపాధ్యక్షుడు దొనకంటి కిషన్,సుంకరి సురేష్,వాకా మహేష్, రవి, మహేష్, సాయి బాబా, సంతోష్,శివ,సాగర్, శ్రీను,రావుట్ల నవీన్ ,రాము, కుమార్, జిశాన్,నవీద్,నారాయణ,కిరణ్,భూమేష్,రహిమాన్, సైపాన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి..

**సూర్య- నవీపేట్:**



ఉద్యోగ భద్రత తో పాటు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ వెంకటరమణకు సోమవారం వినతి పత్రం అందజేసిన ఆశ వర్కర్లు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ సబిత మాట్లాడుతూ. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశ వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, 50 లక్షల ఇన్సూరెన్స్, మట్టి ఖర్చులు 50 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిపోయిన ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 18 వేల ఫిక్సిడ్ వేతనంతో పాటు ప్రమోషన్, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనేక ఆందోళనలు, పోరాటాలు చేసిన ప్రభుత్వం స్పందించకపోవడంతో ఆశ వర్కర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఇందిర, వరలక్ష్మి, శ్యామల, అరుణ, సులోచన, రాధ పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రం శివార్లోని దక్షిణ కాశీగా పిలువబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా తరలివచ్చిన భక్తుల కోసం వేసవి దృష్టిలో ఉంచుకొని పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పురం రాజమౌళి భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. సోమవారం ఆలయంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో వారికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అఖిలపక్ష నాయకులు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురం రాజమౌళిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి స్థిరపడాలి

### - ప్రధానోపాధ్యాయురాలు వసుధ

**సూర్య,లింగంపేట్**



విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసుధ అన్నారు. సోమవారం శెట్టిపల్లి ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఇచ్చిన వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఏ విద్యను అభ్యసించాలనే విషయాలను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు మోటివేట్ చేశారు.వీడ్కోలు సమావేశంలో 10 వ తరగతి విద్యార్థులు పాఠశాలలో చదువుకున్న అనుభవాలు, ఉపాధ్యా యులు చెప్పిన పాఠాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులు నేర్పినం పాఠాలను ఎప్పుడు మర్చిపోలేమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజయ్య,రవి,రజిత,ప్రదీప్,అశోక్,ప్రవీణ్,సంతోష్, రాజేష్,సిఆర్పి రాజు,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడితో కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి

**సూర్య- బిక్కనూర్**



21వ తేదీ నుండి జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలను రాయాలని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల, మండలంలోని జంగంపల్లి కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి మంచి మార్కులు సంపాదించి తమ కన్నా తల్లిదండ్రులకు, తాము చదువుకున్న పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పదో తరగతి పరీక్షలు మండలం జిల్లాలోని మొదటి స్థానంలో నిల్వాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజ గంగారెడ్డి, ప్రధానో పాధ్యాయులు రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయులు, కేజీబీవీ ఎస్ఓ హరిప్రియ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పూజ కార్యక్రమం లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల గ్రామానికి చెందిన గుడిపల్లి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో సోమవారం నిర్వహించిన సత్యనారాయణ పూజ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు మాజీ జెడ్పిటిసి సామెల్, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష్, ఈశ్వర్ గౌడ్, పోసానిపల్లి లింగం తదితరులు పాల్గొన్నారు.



# హామీలను అమలు చేయాలి



**సూర్య,భీమ్‌గల్**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయి పడిన నాలుగు వాయిదాల కరవుభత్యాలను, జూలై 2023 నుండి అమలు చేయాల్సిన పీఆర్సీని అడగొద్దని అవి కావాలంటే నెలనెలా జీతాలే ఇవ్వలేమని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించటాన్ని టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్క జనార్దన్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని వారికి న్యాయంగా రావాల్సిన బకాయిలను లేదా వారు దాచుకున్న సొమ్మును వారికి తిరిగి చెల్లించాలని మాత్రమే అడుగుతున్నారని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెసు పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో నిర్దిష్ట గడువుతో పలు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. సగం మంది ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మాత్రమే నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వడం మినహా మరే సమస్య పరిష్కారం కాలేదన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలలు సమయమిచ్చామని, ఈ కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు, నూతన పథకాలకు వేల కోట్ల రూపాయలు కేటాయించి అమలు చేస్తున్న ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన వేతనాలు, బకాయిలకు డబ్బులు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో మరియు ప్రజల్లోనూ భాగంగా ఉన్నారని వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందన్నారు. ఐదు నెలల క్రితం ఉద్యోగ సంఘాల జెఎసి ప్రతినిధులతో జరిపిన సమావేశంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక పరమైన సమస్యలు పరిష్కారం చేస్తామని, ఈ లోగా ఆర్థిక భారం లేని సమస్యలను శాఖలవారీగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి స్వయంగా హామీ ఇచ్చారని తెలిపారు.మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు కానీ ఇప్పటివరకు ఏ శాఖ ప్రతినిధులతోనూ మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరగలేదని అన్నారు.ఆర్థిక, ఆర్థికేతర అనే తేడా లేకుండా ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ ధోరణి ప్రభుత్వానికి మంచిది కాదని, సాధారణ ఉద్యోగుల్లో నెలకొన్న అసంతృప్తి తీవ్రమై పోరాటానికి దారితీసే అవకాశం ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాడ్ చేశారు.

## సహకార సంఘాల పాలకవర్గాలకు మరో ఆరు నెలలు పొడిగించినందుకు

**-ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషి కి ప్రత్యేక కృతజ్ఞతలు...! -ఎల్లారెడ్డి సహకార సంఘ అధ్యక్ష ఉపాధ్యక్షులు**

**- ఏగుల నర్సింలు, మత్తమాల ప్రశాంత్ గౌడ్**

**సూర్య ఎల్లారెడ్డి**

పిఎసిఎస్ పాలకవర్గాల కాలపరిమితి మరో ఆరు నెలల పాటు పొడిగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందని ఎల్లారెడ్డి సహకార సంఘ అధ్యక్షుడు ఏగుల నర్సింలు, ఉపాధ్యక్షులు మత్తమాల ప్రశాంత్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఎల్లారెడ్డి సహకార సంఘం



కార్యాలయంలో సహకార సంఘ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి అధ్యక్ష ఉపాధ్యక్షులు మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు సహకార సంఘాల అభ్యర్థనలను, మా విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకొని పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను రైతులకు మరింత చేరువ చేసేందుకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు సహకారం తీసుకుంటామని



సహకార వ్యవస్థను బలోపేతం చేస్తాం.అని అన్నారు ఈ కార్యక్రమంలో సీఈఓ విశ్వనాథం, సొసైటీ డైరెక్టర్లు సుకిందర్ రెడ్డి, నాగం గోపికృష్ణ, మర్రి ప్రకాష్. తోపాటు సహకార సంఘ సిబ్బంది బంకంటి సత్యం, దాసు, తదితరులు పాల్గొన్నారు

## వడదెబ్బ నివారణకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉపయోగించాలి

**సూర్య- బిక్కనూర్**



వేసవికాలం ప్రారంభమైనందున ఎండ తీవ్రత పెరిగినందున మండల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, మండల వైద్యాధికారి యెమిమా చెప్పారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ ఆర్ ఎస్ జెన్ కార్నర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండల తీవ్రత దృశ్య ప్రతి ఒక్కరూ ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అత్యవ సర పరిస్థితి ఉంటే తప్ప బయటకు వెళ్లరాదని ప్రజలకు వివరిం చారు. వడదెబ్బ బారిన పడకుండా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను నీటిలో కలుపు కొని తాగాలని సూచించారు. మార్కెట్లో విక్రయించే కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్ లను తినవద్దని ఆమె సూచించారు. వేసవిలో ఏమైనా ఇబ్బందు లు ఎదురైతే తమ సమీప ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందిని సంప్రదిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తున్న అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## -పశువుల నుండి పంటలను రక్షించండి సారు

**-ఎస్సైకి రైతుల ఫిర్యాదు**

**సూర్య,లింగంపేట్**



పశువుల నుండి మా పంటలను రక్షించండి సార్ అని లింగంపేట్ మండల రైతులు లింగంపేట్ ఎస్సైకి మొర పెట్టుకున్నారు.మండల కేంద్రంలోని మత్తడికింది పల్లిలోను కాలేజీ వెనకాల మా పంట పొలంలో పశువులుపడి వరి పంటలు నాశనం చేస్తున్నాయని రైతులు పేర్కొన్నారు.పశువుల యజమానులకు ఈ విషయం చెప్పిన పట్టించు కోవడంలేదని అన్నారు.రైతుల బాధలు దృష్టిలో ఉంచుకొని పశువుల పొలంలో పడకుండా మార్గం చూపిస్తూ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు చేసిన వారు భీమగోని వెంకట గౌడ్,మెతుకు గురు ప్రసాద్,చింతకుంట సాయిలు, దానవత్ ఆలియా,శెట్పల్లి కాశిరాం,కొరవోయిన రాజు,మూగ బాలయ్య, మంగలి బాలరాం, నామాల రాములు తదితరు రైతులు ఉన్నారు.

## ఎల్లారెడ్డి డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సుంకరి శ్రీనివాస్ రావు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి డిఎస్పీగా సుంకర శ్రీనివాసరావు సోమవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఈయన సూర్యపేట సైబర్ క్రైం బ్రాంచ్ డీఎస్పీగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఎల్లారెడ్డికి వచ్చారు. గతంలో డీఎస్పీగా ఉన్న శ్రీనివాసులును హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్న సుంకరి శ్రీనివాస్ రావు గతంలో కామారెడ్డి, బాన్సువాడ, బోధన్, నిజామాబాద్ ప్రాంతాల్లో సీఐగా పనిచేశారు. డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు డీఎస్పీ తెలిపారు. అనంతరం ,ఇక్కడి నుంచి రిలీవ్ అయిన డీఎస్పీ శ్రీనివాసులుకు పోలీసులు ఘనంగా వీడ్కోలు పలికారు.

## బోధన్ రూరల్ సిఐ కి ఛార్జ్ మెమో

## - కమిషనర్ సాయి చైతన్య

**సూర్య - మోపాల్**

మహిళపై దాడి చేసాడనే పిర్యాదు మేరకు బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబుకు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఛార్జ్ మెమో ఇచ్చారు. ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని జానకం పేట లక్ష్మి నరసింహ స్వామి జాతరలో సిఐ తనపై ఆకరణంగా దాడి చేసారని బోయి భాగ్య అనే మహిళా పిర్యాదు

## మహా ధర్నాలో పాల్గొన్న లింగంపేట్ అంగన్వాడీ టీచర్లు

**సూర్య,లింగంపేట్**

తమ న్యాయమైన డిమాండ్ లను సత్వరమే ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఆంగన్వాడీ టీచర్లు సిఐటీయు ఆధ్వర్యంలో మహా ధర్నా చేపట్టారు.లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు మండల నాయకురాలు హసిన భేగం ఆధ్వర్యంలో మహా ధర్నాకు కామారెడ్డి తరలి వెళ్లారు.

## మొబైల్ ఫోన్ల విషయంలో అజాగ్రత్త పనికిరాదు

**- సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**

సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా బాధితుడు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను గుర్తించి స్వాధీనం చేసుకున్న ఫోన్ ను ఫిర్యాదుదారుడైన నిరుడి వసంత కు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్కు పిలిపించి అందించినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జా మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది బాధితులు వివిధ రకాల మొబైల్ ఫోన్లను పోగొట్టుకుంటున్నారని ఫిర్యాదులు రాగ వారి ఫిర్యాదు మేరకు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని బాధితులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి సెల్ ఫోన్లు అందజేస్తున్నమని తెలిపారు. బాధితులు మొబైల్ ఫోన్ల విషయంలో ఆజాగ్రత్తగా ఉండకూడదు ,అని మొబైల్ ఫోన్లో ఎన్నో విషయాలు అందులో ఉంటాయని సెల్ఫోన్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు

## 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ వితరణ

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని షేట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లింగంపేట్ మహారాజ్ గురునానక్ ఫర్టిలైజర్ యజమాని దేవి సింగ్ పరీక్ష ప్యాడ్స్ ను అందజేశారు.26 మంది విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన ఎక్సామ్ ప్యాడ్,పర్స్, పెన్సిల్,పెన్నులు అందజేశారు. విద్యార్థులు 10వ తరగతిలో మంచి మార్కులు సాధించాలని మోటివేట్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వసుధ,ఉపాధ్యాయులు, సిఆర్ఐపీ పడమటి రాజు ఉన్నారు.

## పెండింగ్ బిల్లులను చెల్లించాలని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కి వినతి పత్రం అందజేసిన మాజీ జెడ్పిటిసి

**సూర్య, నాగిరెడ్డిపేట్,**

సర్పంచ్, మండలపరిషత్, జిల్లా పరిషత్ ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి నాగిరెడ్డిపేట్ మండల మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి సోమవారం వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్లోని శాసనమండలి లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేసినట్లు మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయని, స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా, పెండింగ్ బిల్లులను ప్రభుత్వం చెల్లించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ ని కోరినట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో శివపూర్, సాతెల్లి గ్రామలలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక శ్రద్ధతో సోమవారం వెల్లుట్ల పేటలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా తెలిపారు ఆయన మాట్లాడుతూ 5 లక్షల రూపాయల తో సాతెలి గ్రామం కొరకు , మరో 5 లక్షలు శివపూర్ గ్రామ ప్రజల సౌకర్యార్థం ఈ పనులు చేపట్టడం జరిగిందని, త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా సాతెల్లి గ్రామ అధ్యక్షులు నాగరాజు శివపూర్ అధ్యక్షులు శంకర్ , ఒడ్డె నర్సిములు , నాగరాజ్, రాజు గ్రామ ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణికి 64 ఫిర్యాదులు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, ట్రైనీ కలెక్టర్ సంకేత్, జెడ్పీ సీఈవో సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.